మండల పరిషత్‌లకు స్పెషలాఫీసర్లు

- నేడు జడ్పీ ఇన్‌చార్జిగా కలెక్టర్‌కు బాధ్యతలు

వీణవంక: పత్యేకాధికారి కొమురయ్యకు స్వాగతం పలుకుతున్న ఎంపీడీవో, ఎంపీవో

కరీంనగర్, జూలై 4 (నమస్తే తెలంగాణ): మండల పరిషత్‌లకు ప్రత్యేకాధికారులను నియమిస్తూ గురువారం కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. వీరందరూ ఇదే రోజు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటికే పంచాయతీల్లో ప్రత్యేక పాలన కొనసాగుతుండగా జిల్లాలోని 15 మండల ప్రజా పరిషత్‌లకు కూడా ఇదే పరిస్థితి వచ్చింది. ఎన్నికలు సకాలంలో నిర్వహించకపోవడంతో స్పెషలాఫీసర్లను నియమించారు. కాగా శుక్రవారం జడ్పీ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ పమేలా సత్పత్తి కూడా బాధ్యతలు చేపట్టనున్నారు.

ప్రాదేశిక ఎన్నికలు సకాలంలో నిర్వహించని కారణంగా మండల ప్రజా పరిషత్‌లకు ప్రత్యేక అధికారులను నియమించాల్సి వచ్చింది. జూలై 3న మండల ప్రజా పరిషత్‌ల్లో ఎంపీపీలు పదవీ బాధ్యతలు చేపట్టగా జూలై 5న జడ్పీ అధ్యక్షులు బాధ్యతలు స్వీకరించారు. బుధవారం నాటికి ఎంపీపీల పదవీ కాలం ముగిసింది. దీంతో వీరి స్థానంలో జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించారు. జడ్పీ అధ్యక్షురాలు కనుమల్ల విజయ స్థానంలో గురువారం కలెక్టర్ పమేలా సత్పతి బాధ్యతలు స్వీకరిస్తున్నారు.

బాధ్యతల స్వీకరణ..

కరీంనగర్‌రూరల్, జూలై 4: కరీంనగర్ రూరల్ మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సంజీవరావు, సూపరిండెంట్ సంపత్‌కుమార్, ఎంపీవో జగన్‌మోహన్‌రెడ్డి, సర్వేయర్ సేన్యానాయక్ ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

మానకొండూర్, జూలై 4: మానకొండూర్ మండల ప్రత్యేకాధికారిగా కరీంనగర్ డీఆర్డీవో పీడీ వీ శ్రీధర్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీధర్ గతంలో ఇక్కడ ఎంపీడీవోగా పనిచేశారు.

శంకరపట్నం, జూలై 4: శంకరపట్నం మండల ప్రత్యేకాధికారిగా ఎస్ నాగార్జున నియమితులయ్యారు. జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా పని చేస్తున్న నాగార్జున మండల ప్రత్యేకాధికారిగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో శ్రీవాణితో పాటు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేకాధికారి కరీంపేట్ అమ్మ ఆదర్శ పాఠశాలను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. పీఆర్ ఏఈ తిరుపతి, సూపరింటెండెంట్ శ్రీధర్‌గౌడ్, ఎంపీఓ బషీరొద్దీన్ శుభాకాంక్షలు తెలిపారు.

చిగురుమామిడి, జూలై 4: మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా పశు వైద్య, సంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ నరేందర్ గురువారం బాధ్యత స్వీకరించారు. ఎంపీడీవో, సూపరింటెండెంట్ ఖాజా మోహినొద్దీన్, ఎంపీవో శ్రవణ్‌కుమార్, మండల పశు వైద్యాధికారి శ్రీధర్, మండల సిబ్బంది నర్సయ్య, స్వరూపారాణి, అజ్మత్, నరేందర్, శ్రీనివాస్, ఓదెలు నరేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

గన్నేరువరం,జూలై 4: మండల ప్రత్యేకాధికారిగా కరీంనగర్ జిల్లా కోపరేటివ్ అధికారి రామానుజాచార్యులు గురువారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ భిక్షపతి స్వాగతం పలికి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలుతెలిపారు.కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మికుంట, జూలై 4: జమ్మికుంట మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా నవీన్‌కుమార్ జీఎం ఇండస్ట్రీస్ కరీంనగర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భీమేశ్, ఎం పీవో సతీశ్ పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. టీఏలు, ఫీల్డ్ అసిస్టెంటు పాల్గొన్నారు.

వీణవంక, జూలై 4: మండల ప్రత్యేకాధికారిగా జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి డీ. కొమురయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీధర్, ఎంపీవో ప్రభాకర్, పంచాయితీ కార్యదర్శులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏపీవో గట్టు స్వామి, పంచాయితీ కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి, జూలై4: చొప్పదండి మండల ప్రత్యేకాధికారిగా ఎం జయశంకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎంపీవో, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జయశంకర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అధికారులు సహకరించాలని కోరారు.

రామడుగు, జూలై4 (చొప్పదండి): రామడుగు మండల ప్రత్యేకాధికారిగా ఎమ్. అనిల్ ప్రకాశ్ కిరణ్ గురువారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపీడీవో ఆఫీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానని చెప్పారు.

గంగాధర, జూలై 4: మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా జడ్పీ సీఈవో శ్రీనివాస్ మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఇక్కడ ఎంపీడీవో దమ్మని రాము, ఎంపీ వో జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

తిమ్మాపూర్, జూలై4: మండల ప్రత్యేక అధికారిగా జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపీడీవో విజయ్‌కుమార్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఇక్కడ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

కరీంనగర్ రూరల్: ప్రత్యేకాధికారిని సత్కరిస్తున్న మండలాధికారులు మానకొండూర్: ప్రత్యేకాధికారికి పుష్పగుచ్ఛమిస్తున్న అధికారులు

పర్యావరణ పరిరక్షణపై దృష్టిపెట్టాలి



మానకొండూర్: స్కూల్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో

కమాన్‌చౌరస్తా, జూలై 4: విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై దృష్టిపెట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రావు అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ, జిల్లా సైన్స్ ఆఫీస్ ఆధ్వర్యంలో స్థానిక ఫిల్మ్ భవన్‌లో భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ నివారణ, కరువును తట్టుకునే శక్తి అనే అంశాలపై విద్యార్థులకు పోస్టర్ తయారీ, కవిత్వ రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో చిన్నప్పటినుండే ప్రకృతిపై ఆరాధన భావాన్ని పెంపొందించాలని సూచించారు. ఇవాళ గ్రీన్ హౌస్ ఎఫెక్ట్, గ్లోబల్ వార్మింగ్‌తో భూమి వేడెక్కడం మనం చూస్తున్నామన్నారు. ఈ కారణంగానే వాతావరణ పరిస్థితుల్లో పెను మార్పులు సంభవిస్తున్నాయని చెప్పారు. కాగా, పోస్టర్ తయారీలో సాయి ప్రియ, అక్షర, నూర్జహాన్, నైనిక, హరిణి గెలుపొందగా, కవితా రచన విభాగంలో అక్షయ, సాధన, హరిప్రియ, కీర్తన, హర్షిత విజయం సాధించారు. వీరికి సర్టిఫికెట్, జ్ఞాపికలను బహూకరించారు. ఇందులో జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్‌రెడ్డి, అకడమిక్ మానిటరింగ్ అధికారి కర్ర అశోక్‌రెడ్డి, ఎంఈవో మధుసూదనాచారి, డీసీఈబీ కార్యదర్శి మారం స్వదేశీకుమార్, గాజుల రవీందర్, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, ఉజ్వల, సుధాకర్, మంజూరలి, ఓదెలుకుమార్ పాల్గొన్నారు.

స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ..

మానకొండూర్, జూలై 4: మానకొండూర్ ప్రాథమిక పాఠశాల, మండల వనరుల కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, పిల్లల హాజరు శాతం తదితర అంశాలపై రికార్డులను పరిశీలించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని హెడ్మాస్టర్లకు సూచించారు. వెంట ఎంఈవో మధుసూదనాచారి, ఎమ్మార్సీ సిబ్బంది ఉన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

చొప్పదండి, జూలై 4: ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీ కి చొప్పదండి బాలికల జడ్పీ స్కూల్‌కు చెందిన ముగ్గురు, రుక్మాపూర్ ఆదర్శ మోడల్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికైనట్లు బాలికల పాఠశాల హెచ్ఎం జంగం శ్రీనివాస్, ఆదర్శ ప్రిన్సిపాల్ కోలరమేశ్ తెలిపారు. బాలికల పాఠశాలకు చెందిన ఎలిగేటి సవిత, గాలిపెల్లి అక్షిత, కనుమల్ల నవీన, ఆదర్శ మోడల్ పాఠశాలకు చెందిన ఏ.చరణ్, పీ.హర్షిణి ఎంపికయ్యారు.

మానకొండూర్ రూరల్, జులై 4: మండలంలోని పోచంపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన కుందేళ్ల అక్షయ, గోగూరి గాయత్రిట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించినట్లు గురువారం ప్రిన్సిపాల్ అర్చన ప్రియదర్శిని తెలిపారు. సీట్లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

ఆదర్శ విద్యార్థుల హవా

శంకరపట్నం, జూలై 4: బాసర ట్రిపుల్ ఐటీలో మోడల్ స్కూల్‌లో చదివిన ఆరుగురు విద్యార్థులు సీట్లు దక్కించుకున్నారు. మంగళవారం వెలువడ్డ ఫలితాల్లో శంకరపట్నం మోడల్ స్కూల్ నుంచి ఆరుగురు విద్యార్థులు సీట్లు సాధించి తమ సత్తా చాటారు. వీరిలో తాళ్ల నిఖిల, ముమ్మె కావ్య, సుంకె సంజన, గట్టు స్పందన, రెడ్డి శ్రీనిధి, కల్లెపల్లి సంతోష్‌కుమార్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చిట్టా జ్యోతి తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

చిగురుమామిడి, జూలై 4: చిన్నమల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని దాసరి సిరి వైష్ణవ్య బాసర ట్రిబుల్ ఐటీకి ఎంపికైంది. చిగురుమామిడికి చెందిన దాసరి సిరి వైష్ణవ్య ఇటీవల ఎస్సెస్సీలో 10 జీపీఏ సాధించింది. విద్యార్థినిని మాజీ ఎంపీపీ కొత్త వినీత, ఎంఈవో కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.

NT-325758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571

శివారు కాలనీల అభివృద్ధే లక్ష్యం

- మేయర్ యాదగిరి సునీల్‌రావు
- 15వ డివిజన్ రాంనగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

15వ డివిజన్ రాంనగర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, జూలై 4: నగరంలోని శివా రు కాలనీల అభివృద్ధే లక్ష్యంగా బల్దియా పాలకవర్గం ముందుకు సాగుతుందని మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. పెరుగుతున్న కాలనీలతో నగర జనాభా 5 లక్షలకు చేరిందన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా వసతులు కల్పిస్తామన్నారు. గురువారం 15వ డివిజన్ రాంనగర్‌లో రూ. 6 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లను సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డ్రైనేజీలు, సీసీరోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెడుతున్నామని పేర్కొన్నారు. చక్కటి లైటింగ్ వ్యవస్థ, పార్కులు, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. రాంనగర్‌లో ఎన్నో కొత్త కాలనీలు ఏర్పడ్డాయని ఇక్కడ కార్పొరేటర్, ప్రజల కోరిక మేరకు అభివృద్ధి పనులు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రోడ్లు, డ్రైనేజీ సమస్యలు మంచినీరు, లైటింగ్ సమస్యలు పరిష్కరించామన్నారు. వందల కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులతో నగర రూపురేఖలు మారాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నాగసముద్రం జయలక్ష్మి, నాయకులు ప్రవీణ్, డీఈ లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

'యువ' అధ్యక్షుడిగా సత్తినేని శ్రీనివాస్

కొత్తపల్లి, జులై 4 : జిల్లా కేంద్రంలోని మంకమ్మతోటకు చెందిన సత్తినేని శ్రీనివాస్ యువ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మంకమ్మ తోటలోని యువ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శిగా జక్కని సాయి రాం, కార్యదర్శిగా గంగిపల్లి సతీశ్, ఉపాధ్యక్షులుగా నరసింహారెడ్డి, సంతోష్, సంయుక్త కార్యదర్శులుగా పీ వెంకట్, సీ మహేందర్ ఎన్నికయ్యారు.

సాగు వివరాల నమోదు

కరీంనగర్‌రూరల్: జూలై 4: కరీంనగర్ మండలంలోని గ్రామాల్లో ఏవో సత్యం ఆధ్వర్యంలో సాగు వివరాల నమోదుపై సర్వే చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి వారికి ఉన్న భూములు, సాగు చేసే పంటల వివరాలు సేకరించారు. గోపాల్‌పూర్‌లో కూరగాయల, పత్తి, మక్కజొన్న, వరిసాగుతో పాటు బీడుభూములను నమోదు చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారి పైడితల్లి పర్యవేక్షించారు.

వేగంగా ఆర్వోబీ పనులు

కార్పొరేషన్, జూలై 4: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో తీగలగుట్టపల్లి ఆర్వోబీ పనులు వేగంగా సాగుతున్నాయని బీజేపీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. గురువారం పనులను పరిశీలించారు. వెంట నాయకులు కోటేశ్వర్, కైలాస నవీన్, గాండ్ల నరేశ్, జీ. వీరన్న, సురేందర్‌రెడ్డి, జే కరుణాకర్, సత్యనారాయణ, ప్రవీణ్ ఉన్నారు.

భర్త వేధింపులు భరించలేక..

జమ్మికుంట, జూలై 4: భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన జమ్మికుంటలో జరిగింది. పట్టణ సీఐ తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలం వల్భాపూర్‌కు చెందిన మారముళ్ల పద్మ-లక్ష్మయ్య కూతురు కావ్య(30)ను ఎలుబాక గ్రామానికి చెందిన జీడి రాజుకు 12 ఏండ్ల క్రితం ఇచ్చి పెళ్లి చేశారు. వారికి ఒక బాబు, పాప ఉన్నారు. రాజు పట్టణంలోని మారుతీనగర్‌లో ఇల్లు కట్టుకొని, సెంట్రింగ్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే రాజు కొంతకాలంగా భార్యపై అనుమానంతో వేధించసాగాడు. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు కూడా జరిగాయి. అయినా రాజు ప్రవర్తనలో మార్పురా లేదు. ఈ క్రమంలో కావ్య బుధవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకున్నది. మృతురాలి తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

గనుల వేలాన్ని ఉపసంహరించుకోవాలి

తెలంగాణచౌక్,జూలై 4: కేంద్రం బొగ్గు గనుల వేలాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. నగరంలోని యూనియన్ ఆఫీసులో గురువారం విలేకరులతో మాట్లాడారు. మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు గనిని వేలంవేయద్దని కోరారు. రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు బొగ్గు గనుల వేలంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించార్డు.

జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

వీణవంక, జూలై 4: మండల కేంద్రానికి చెందిన వేల్పుల రాజకొమురమ్మ-జీవరత్నం మనవడు ప్రజ్వల్ జన్మదిన వేడుకల్లో గురువారం హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రజ్వల్‌ను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ మోరెం భానుచందర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్లపెల్లి మహేశ్, నాయకులు రాయిశెట్టి సంపత్, గొడుగు రాజు, దాసారపు రాజేంద్రప్రసాద్, దాసారపు ఓదయ్య, భిక్షపతి ఉన్నారు.

కొమురయ్య త్యాగం చిరస్మరణీయం

- కలెక్టర్ పమేలా సత్పతి • జిల్లావ్యాప్తంగా వర్ధంతి కార్యక్రమాలు

కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, జూలై 4: తెలంగాణ సాయుధపోరులో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని కలెక్టర్ పమేలా సత్పతి కొనియాడారు. కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకుని, వెనుకబడిన తరగతుల సంక్షేమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కొమురయ్య కీలకపాత్ర పోషించాడని కొనియాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కడివెండిలో సాధారణ కురుమ కుటుంబంలో జన్మించిన ఆయన, మహోన్నత ఉద్యమానికి ఆద్యుడై తెలంగాణ ప్రజల తేజంగా మారాడని అన్నారు. అంతకు ముందు కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్, డీఆర్వో పవన్‌కుమార్, బీసీడీవో అనిల్ ప్రకాశ్, అసిస్టెంట్ బీసీడీవో రాజమనోహర్‌రావు, గొల్ల,కుర్మ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్, మీస బీరయ్య, కర్రె పావని, కడారి ఐలయ్య, జక్కని సంజయ్‌కుమార్, గుంటి స్వరూప, విజయ్‌కుమార్ కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

కురుమ సంఘం ఆధ్వర్యంలో..

కార్పొరేషన్, జూలై 4: తెలంగాణ సాయుధ పోరులో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78 వర్ధంతిని జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు కర్రె పావని ఆధ్వర్యంలో తెలంగాణచౌక్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ పోరులో కొమురయ్య పోషించిన భూమికను స్మరించుకున్నారు. ఇందులో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీర్ల బీరయ్య, కడారి అయిలయ్య, రాష్ట్ర నేతలు బీర్ల బీర య్య, ఎలకపెల్లి లచ్చయ్య, కర్రె రాజు, పబ్బ ల్ల వీరయ్య, గౌడ, యాదవ సంఘం నేతలు కలర్ సత్తన్న, పూదరి రాజేశ్వరి గౌడ్, మేకల చంద్రశేఖర్, కల్వ మల్లేశం, సంపత్, చిగుర్ల శ్రీనివాస్, స్వరూప, కోమలత ఉన్నారు.

వామపక్ష నాయకుల నివాళి..

తెలంగాణచౌక్,జూలై 4: నగరంలోని సీపీఎం ఆఫీసు ముకుందలాల్ మిశ్రా భవన్‌లో జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు వర్ణవెంకటరెడ్డి, గీట్ల ముకుందరెడ్డి, గుడికందుల సత్యం, ఎడ్ల రమేశ్, తిరుపతి పాల్గొన్నారు. సీపీఐ కార్యాలయంలో నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఇందులో జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు, మణికంఠరెడ్డి, బోనగిరి మహేందర్, నల్లగొండ శ్రీనివాస్, అరవింద్ ఉన్నారు. గొర్రెల మేకల పెంపకందారుల సంఘం కార్యాలయంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కాల్వ సురేశ్ కొమురయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. నాయకులు జంగా కొమురయ్యాదవ్, అనిల్‌యాదవ్ ఉన్నారు.

గన్నేరువరం, జూలై 4: మండలకేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గొర్రెలు మేకలు పెంపకదారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జీల ఎల్లయ్య యాదవ్, మండలాధ్యక్షుడు మీసం రాములు, నేతలు తమ్మనవేణి శ్రీనివాస్ యాదవ్, ముడికే బాలరాజ్ యాదవ్, దాడి మహేందర్ యాదవ్, పాశం వేణు యాదవ్, సీపీఐ మండలాధ్యక్షుడు కాంతాల అంజిరెడ్డి, న్యా త శ్రీనివాస్, కొత్త పేట నాగరాజు యాదవ్ ఉన్నారు.

తిమ్మాపూర్, జూలై4: మండలంలోని నుస్తులాపూర్‌లో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తమనవేణి ఐలయ్య యాదవ్, కాల్వ సురేశ్, పొనగానే మహేశ్ యాదవ్, మల్లేశ్ యాదవ్, కాల్వ సంపత్, మోహన్ పాల్గొన్నారు.

తెలంగాణచౌక్‌లో కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

విద్యాసంస్థల బంద్ విజయవంతం

కళాశాల ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

కమాన్‌చౌరస్తా, జూలై 4: నీట్ రద్దు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి యూఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. కరీంనగర్‌లో విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలను బంద్ చేయించారు. అనంతరం మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో మోదీ సర్కారు ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇందులో నాయకులు సంద గణేశ్, రత్నం, రమేశ్, మనీ, రామ్, అఖిల్, మల్లికార్జున్, సాయి, భాను, రాజు, రమేశ్, విక్రమ్, కార్తీక్, చైతన్య, అంజి, భాస్కర్, ప్రణీత్, ప్రశాంత్, ప్రభాకర్, రాజేశ్వర్, నరేశ్, గణేశ్, తిరుపతికుమార్ ఉన్నారు.

శంకరపట్నం, జూలై 4: నీట్, నెట్ పరీక్షల ప్రశ్న పేపర్ల లీకేజీలను నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. మండల కేంద్రంలోని విద్యా సంస్థలకు వెళ్లి మూసివేయించారు. ఆది, అరవింద్, సన్ని, నాని, అజిత్ బంద్‌ను పర్యవేక్షించారు.

గన్నేరువరం, జూలై 4: ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దేశారాజు అనిల్, మాతంగి అనిల్, మగారపు అనిల్, న్యాత నరేశ్, పెంకార్ల ప్రశాంత్, దేశారాజు నవీన్ పాల్గొన్నారు.

గంగాధర, జూలై 4: నీట్ పేపర్‌లీక్‌పై కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా గురువారం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు. ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు తాళ్ల దిలీప్, మండలాధ్యక్షుడు సామంతుల శేఖర్, తాళ్ల రాకేశ్, ముద్రకోల రాజు, పడాల బన్నీ, సామంతుల రాహుల్ బంద్‌ను పర్యవేక్షించారు.

జాతీయ క్రికెట్ క్రీడాకారుడికి సన్మానం

మనీశ్వర్‌ను అభినందిస్తున్న గంగుల

కరీంనగర్ రూరల్: జూలై 4: కరీంనగర్ మండలం నగునూర్‌కు చెందిన జాతీయ క్రికెట్ క్రీడాకారుడు వేముల మనీశ్వర్‌ను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తన కార్యాయలంలో గురువారం శాలువా కప్పి సన్మానించారు. ఇందులో బీఆర్ఎస్ నేత రవితేజ ఉన్నారు.

రాజేందర్‌కు డాక్టరేట్